# త్రిపురోపనిషత్తు

– డా. కరి పురుషోత్తమాచార్యులు

**ఉపోద్ఘాతము :**

త్రిపురోపనిషత్తు ఋగ్వేదానికి సంబంధించినది. ఇది శాక్తోపనిషత్తులలో ఒకటిగా పరిగణింపబడుతున్నది. శక్తిని ఉపాసన చేసేవారికి ఎంతో ప్రధానమైనది. అందునా శ్రీవిద్యోపాన, శ్రీచక్రోపాన చేసేవారికి అతి ముఖ్యమైనది. ఇందులో కేవలం శ్రీసూక్తంలో వలె పదహారు ఋక్కులు మాత్రమే ఉంటాయి. త్రిపురాతాపినీ ఉపనిషత్తుకీ త్రిపురోపనిషత్తుకీ సామ్యం ఉందనుకుంటాము. పేరుకే తప్ప వేరే సామ్యం ఏదీ లేదు,ఎందుకంటే అందులోనూ శక్తిని గురించే చెప్పబడింది, ఇందులోనూ శక్తిని గురించే చెప్పబడుతోంది. అయితే అందులో అనగా త్రిపురాతాపిన్యు పనిషత్తులో చెప్పబడిన శక్తి పరమశివుడిలో అంతర్భాగమై ఉన్నశక్తి. అందులో శ్రీచక్రానికి సంబంధించిన విషయాలేవీ లేవు. ఇందులో, అనగా త్రిపురోపనిషత్తులో నవసంఖ్యతో శక్తికి సంబంధించిన అనేక విషయాలు చెప్పబడుతున్నాయి. ఇందులో నేరుగా సదాశివుడి ప్రస్తావన ఉండదు. త్రిపురాతాపినీ ఉపనిషత్తు మాత్రం ప్రధానంగా శివుడినీ పరోక్షంగా శక్తినీ ప్రస్తావిస్తుంది. త్రిపురాతాపినీ ఉపనిషత్తు ఆకృతిలో కూడా చాలా పెద్దది. త్రిపురోపనిషత్తు చాలాచిన్నది. ఇదీ ఈ రెండు ఉపనిషత్తులకూ గల తేడా.

**ఋక్కులు – విషయాలు**

త్రిపురోపనిషత్తులో ఉన్నవి పదహారు ఋక్కులు. ఈ పదహారు ఋక్కులలోనూ ఉన్న విషయాలను గమనించినట్లైతే అమ్మవారికి సంబంధించిన ఎన్నో విషయాలు తెలుస్తాయి మనకు. మొదటి ఋక్కులో శ్రీచక్రదేవతా స్వరూపం, మాతృక యొక్క త్రికోణాత్మకత్వము. అధిష్ఠాత్రీస్వరూపము, దేవతాత్రైవిధ్యము, మొదలైన విషయాలు

తెలుపబడుతున్నాయి. ఇక రెండవ ఋక్కుయందు నవయోనులు, నవచక్రములు, నవయోగములు, శ్రీచక్రలేఖన ప్రకారము, నవయోగినులు, నవచక్రణులు, నవముద్రలు, త్రిఖండముద్ర, నవభద్రములు మొదలైన వివరములున్నాయి. మూడవ ఋక్కునందు స్థితిచక్రస్వరూపమును గురించి తెలుపబడింది. నాలుగవ ఋక్కులో. బిందురూప శివచక్రవర్ణనము భగవతి యొక్క చరణస్థానముగురించిన వివరణ ఉన్నాయి. అయిదవ ఋక్కులో మూడు విధములైన భూరేఖ, శ్రీచక్రపదార్థము, చక్రవిద్యాస్తుతి, పరావిద్యాస్తుతి, చక్రవిద్యోపాసనయొక్క ఫలము చక్రవిద్యలో శివశక్తుల స్థితి, చక్రవిద్యోపాసనకు అర్హులు. షోడశ నిత్యలు, ఇరవైరకములకళలు. స్వరవ్యంజన శక్తులు వివరించ బడుతున్నాయి. ఆరవ ఋక్కులో అమ్మవారి నామములు తెలుపబడుతున్నాయి. ఏడవ ఋక్కులో పరదేవతను తెలుసుకోవడం వలన కలిగే ఫలితము త్రైపురప్రాప్తి చెప్పబడినాయి. ఎనిమిదవ ఋక్కులో కామదేవతాత్వము. తొమ్మిదవ ఋక్కులో అక్షర బ్రహ్మయొక్క జగదుత్పత్తి విద్యచేత అవయవ భాగము,ముప్పైయారు తత్వాలు చంద్రకళావిద్య, కళాయంత్ర తంత్రముల యొక్క ఐక్యము. మొదలైన విషయములు తెలుస్తున్నాయి. పదవఋక్కులో షోడశనిత్యల స్వరూపం, షోడశనిత్యల ధ్యానము తెలుపబడుతున్నాయి. పదకొండవ ఋక్కులో కామకళానిరూపణ జరిగింది. అలాగే బిందుత్రయ స్వరూప నిరూపణము, గురులక్షణము, శిష్యలక్షణము, దీక్షాలక్షణము అర్చకభేదములు తెలుపబడినాయి. పన్నెండవఋక్కులో బహిర్యాగ స్వరూపం, మకారపంచము, అనుకల్పము, ఆధారాదిషట్చక్ర నిరూపణము, చక్రభేదన ప్రకారము, చతుఃషష్ట్యుపచారములు వివరించబడుతున్నాయి. పదమూడవ ఋక్కులో దేవియొక్క సుగుణవర్ణనతెలుపబడు తున్నది, పధ్నాలుగవ ఋక్కులో స్త్రీపురుషుల యొక్క సమప్రాధాన్యం వర్ణించబడింది. పదిహేనవ ఋక్కులో కర్మజ్ఞానభక్తుల స్వరూపం తెలుపబడింది. ఇక చివరిదైన పదహారవ ఋక్కులో ఈ ఉపనిషత్తుకి ఫలశ్రుతి చెప్పబడి అక్కడితో ముగుస్తుంది.

శాంతిమంత్రంతో పూర్తౌతుంది. గమనించ వలసిందేమిటంటే, ఈ ఉపనిషత్తుకి భాష్యం రాసిన శ్రీరామానందతీర్థులు మరియు శ్రీ భాస్కర రాయల వారివ్యాఖ్యానంతో పైన చూపిన విషయాలన్నీ స్పష్టీకరించబడినాయి.

**ఉపసంహారం**

దేవీ ఉపాసకులకు ఫలితాలనిచ్చే ఈ త్రిపురోపనిషత్తు శాక్తోపనిషత్తులలో మిక్కిలి విశిష్టమైనది.

స్వస్తి

# త్రిపురోపనిషత్

**శ్లో.** త్రిపురోపనిషద్వేద్యపారమైశ్వర్యవైభవం ।
అఖండానందసామ్రాజ్యం రామచంద్రపదం భజే ॥

ఓం వాఙ్మే మనసి ప్రతిష్ఠితా। మనో మే వాచి ప్రతిష్ఠితం ।
ఆవిరావీర్మ ఏధి । వేదస్య మా ఆణీస్థః । శ్రుతం మే మా ప్రహాసీః ।
అనేనాధీతేనాహోరాత్రాన్సందధామి । ఋతం వదిష్యామి। సత్యం వదిష్యామి ।
తన్మామవతు । తద్వక్తారమవతు । అవతు మామవతు వక్తారం ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**అథ త్రిపురోపనిషత్ ప్రారంభః**

ఓం తిస్రః పురాస్త్రిపథా విశ్వచర్షణా అత్రాకథా అక్షరాః సన్నివిష్టాః ।
అధిష్ఠాయైనా అజరా పురాణీ మహత్తరా మహిమా దేవతానాం ॥ ॥ 1 ॥

నవయోనిర్నవచక్రాణి దధిరే నవైవ యోగా నవ యోగిన్యశ్చ ।
నవానాం చక్రా అధినాథాః స్యోనా నవ ముద్రా నవ భద్రా మహీనాం ॥ ॥ 2 ॥

ఏకా సా ఆసీత్ ప్రథమా సా నవాసీదాసోనవింశాదాసోనత్రింశత్ ।
చత్వారింశాదథ తిస్రః సమిధా ఉశతీరివ మాతరో మా విశంతు ॥ ॥ 3 ॥

ఊర్ధ్వజ్వలజ్వలనం జ్యోతిరగ్రే తమో వై తిరశ్చీనమజరం తద్రజోఽభూత్ ।
ఆనందనం మోదనం జ్యోతిరిందో రేతా ఉ వై మండలా మండయంతి ॥ ॥ 4 ॥

**తిస్రశ్చ** రేఖాః సదనాని భూమేస్త్రివిష్టపాస్త్రిగుణాస్త్రిప్రకారాః ।
**ఏతత్పురం పూరకం పూరకాణామత్ర** ప్రథతే మదనో మదన్యా ॥ ॥ 5 ॥
**పాఠభేదః – [ యాస్తిస్రో ] [ ఏతత్త్రయం ] [పూరకాణాం మంత్రీ ]**

మదంతికా మానినీ మంగలా చ సుభగా చ సా సుందరీ సిద్ధిమత్తా ।
లజ్జా మతిస్తుష్టిరిష్టా చ పుష్టా లక్ష్మీరుమా లలితా లాలపంతీ ॥ ॥ 6 ॥

ఇమాం విజ్ఞాయ సుధయా మదంతీ పరిస్సృతా తర్పయంతః స్వపీఠం ।
నాకస్య పృష్ఠే వసంతి పరం ధామ త్రైపురం చావిశంతి ॥ ॥ 7 ॥

కామో యోనిః  కామకలా వ్రజపాణిర్గుహా హసా మాతరిశ్వాభ్రమింద్రః ।
పునర్గుహా సకలా మాయయా చ పూరూచ్యేషా విశ్వమాతాదివిద్యా ॥ ॥ 8 ॥

షష్ఠం సప్తమమథ వహ్నిసారథిమస్యా మూలత్రిక్రమా దేశయంతః ।
కథ్యం కవిం కల్పకం కామమీశం తుష్టువాంసో అమృతత్వం భజంతే ॥ ॥ 9 ॥

**పురం హంత్రీముఖం విశ్వమాతూ రవే రేఖా స్వరమధ్యం తదేషా ।**
బృహత్తిథిర్దశా పంచాది నిత్యా సా షోడశీ పురమధ్యం బిభర్తి ॥ ॥ 10 ॥
**పాఠభేదః –[త్రివిష్టపం త్రిముఖం విశ్వమాతుర్నవరేఖాః స్వరమధ్యంతదీలే  । ]**

యద్వా మండలాద్వా స్తనబింబమేకం ముఖం చాధస్త్రీణి గుహా సదనాని ।
కామీ కలాం కామ్యరూపాం **విదిత్వా** నరో జాయతే కామరూపశ్చ **కామ్యః** ॥ ॥ 11 ॥
**పాఠభేదః – [ చికిత్వా ]  [కామః]**

పరిస్సృతం **ఝషమాజం** ఫలం చ భక్తాని యోనీః సుపరిష్కృతాశ్చ ।
నివేదయందేవతాయై మహత్యై స్వాత్మీకృతే సుకృతే సిద్ధిమేతి ॥ ॥ 12 ॥
**పాఠభేదః –[ ఝషమాద్యం ]**

సృణ్యేవ సితయా విశ్వచర్షణిః పాశేనైవ ప్రతిబధ్నాత్యభీకాం ।
ఇషుభిః పంచభిర్ధనుషా చ విధ్యత్యాదిశక్తిరరుణా విశ్వజన్యా ॥ ॥ 13 ॥

భగః శక్తిర్భగవాన్కామ ఈశ ఉభా దాతారావిహ సౌభగానాం ।
సమప్రధానౌ సమసత్త్వౌ సమోజౌ తయోః శక్తిరజరా విశ్వయోనిః ॥ ॥ 14 ॥

పరిస్రుతా హవిషా భావితేన ప్రసంకోచే గలితే వైమనస్కః ।
శర్వః సర్వస్య జగతో విధాతా ధర్తా హర్తా విశ్వరూపత్వమేతి ॥ ॥ 15 ॥

ఇయం మహోపనిషత్త్రైపుర్యా యామక్షరం పరమో గీర్భిరీట్టే ।
ఏషర్గ్యజుః పరమేతచ్చ సామాయమథర్వేయమన్యా చ విద్యా ॥ ॥ 16 ॥

**ఓం హ్రీం ఓం హ్రీమిత్యుపనిషత్**

ఓం వాఙ్మే మనసి ప్రతిష్ఠితా। మనో మే వాచి ప్రతిష్ఠితం ।
ఆవిరావీర్మ ఏధి । వేదస్య మా ఆణీస్థః । శ్రుతం మే మా ప్రహాసీః ।
అనేనాధీతేనాహోరాత్రాన్సందధామి । ఋతం వదిష్యామి। సత్యం వదిష్యామి ।
తన్మామవతు । తద్వక్తారమవతు । అవతు మామవతు వక్తారం ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**ఇతి త్రిపురోపనిషత్ సమాప్తః**